శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

మదనపల్లె : శోభకృత్ నామ ఉగాది సందర్భంగా ప్రజలకు శుభాలు జరగాలని ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆకాంక్షిస్తూ.. అందరికీ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరం ప్రజలకు ఆరోగ్యం, సిరిసంపదలు ప్రసాదించాలని కోరారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, పీలేరు

రె.క.నెం.07/2023 తేది: 21.03.2023

బహిరంగ వేలము ప్రకటన

పీలేరు గ్రామ పంచాయతీకి సంబంధించిన షాపింగ్ గదులు తేది: 01.04.2023 నుండి 31.03.2024 వరకు అనగా 12 నెలలకు కాలమునకు నెలసరి బాడుగ పద్ధతిపై గుత్త హక్కును కేటాయించుటకు **తేది.28.03.2023 మంగళవారము సాయంత్రం 04.00** గంటలకు పీలేరు గ్రామ పంచాయతి కార్యాలయము నందు పంచాయితి కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ నెం.	గది గల ప్రదేశము	గది నెం.	కట్టవలసిన డిపాజిట్టు	హాజరు పరచ వలసిన సాల్వెన్సీ ధృవ పత్రము
1.	వారపు సంత రోడ్డు	1 నుండి 6 వరకు	30,000	1,00,000
		7 నుండి 9 వరకు	2,00,000	3,00,000
		10	75,000	1,00,000
		11 నుండి 14 వరకు	50,000	1,00,000
2.	గ్రామ పంచాయతి కార్యాలయము ముందర	15 నుండి 16 వరకు	50,000	1,00,000
3.	దినసరి కూరగాయల మార్కెట్	17నుండి 19 వరకు	15,000	50,000
4.	పాత బస్టాండు	20	10,000	50,000
5.	వారపు సంత రోడ్డు	21 నుండి 23 వరకు	25,000	1,00,000
6.	వారపుసంత రోడ్డు	24 నుండి 26 వరకు	15,000	50,000
7.	పాత బస్టాండు	27	15,000	50,000
8.	దినసరి కూరగాయల మార్కెట్	28	10,000	50,000
9.	వారపు సంత రోడ్డు	29	10,000	50,000
10.	మండల పరిషత్ కార్యాలయం వెనుక వైపు	30	10,000	50,000

వేలపు షరతులు: 1) వేలములో పాల్గొనువారు గ్రామ పంచాయతికి పన్నులు, లీజు / బాడుగ మొత్తములు బకాయిలు ఉండరాదు. 2) బహిరంగ వేలము అయిన వెంటనే మొదటి మరియు రెండవ పాటదారుల డిపాజిట్టును మినహాయించుకొని తక్కిన డిపాజిట్టు వాపసు చేయబడును. 3) షె.కు. / షె.తె. / వె.త తరగతుల వారు కుల ధృవీకరణ పత్రములతో హాజరు కావలెను. 4) వేలమును నెలసరి బాడుగ మాత్రమే పాట పాడవలెను. 5) ప్రభుత్వ నిషేధిత వ్యాపారములు సదరు రూములలో నిర్వహించుట నిషేధించబడినది. 6) ప్రతి నెల బాడుగను జి.యస్.టి.తో కలిపి చెల్లించవలెయును. 7) ప్రతి నెల 10వ తేది లోపల నెల బాడుగ చెల్లించని యెడల 18% పీనల్ వడ్డీతో కలిపి వసూలు చేయబడును. 8) ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. 9) వేలము రద్దు పరచుటకు మరొక తేదికి వాయిదా వేయుటకు పంచాయతి కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

శ్రీ కె.రెడ్డిప్రసాద్
పంచాయతీ కార్యదర్శి (పూ.అ.భా)
గ్రామపంచాయతీ, పీలేరు

శ్రీ డా.యస్.హబీబ్ బాషా
మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్, పీలేరు
జిల్లా పంచాయతిరాజ్ అధ్యక్షులు,
జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు

పీలేరు గ్రామ పంచాయతి వేలపు నోటిఫికేషన్

బహిరంగ వేలము ప్రకటన

రె.క.నెం.06/2023 తేది: 21.03.2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పీలేరు గ్రామ పంచాయతికి చెందిన 1) వారపు సంత, 2) దినసరి కూరగాయల మార్కెట్లు, 3) ప్రైవేటు బస్టాండు (APSRTC మినహా), 4) జంతు వధశాలలు 2023-2024 సంవత్సరమునకు అనగా 01.04.2023 నుండి 31.03.2024 వరకు ఒక సంవత్సర కాలము వరకు రుసుము వసూలు చేసుకొనుటకు హక్కును తేది. 28.03.2023న మంగళవారం ఉదయం 10.30 గం॥లకు పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయము ఆవరణములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము వేయబడును. వేలము నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన వివరముల మేరకు ధరావత్తు మరియు సాల్వెన్సీ హాజరు పరచి వేలము నందు పాల్గొనవలెను.

వరుస సంఖ్య	వనరుల వివరములు	చెల్లించవలసిన డిపాజిట్టు	సాల్వెన్సీ ధృవపత్రము	సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన డిపాజిట్టు
1	వారపు సంత	3,00,000-000	3,00,000-000	6,00,000-000
2	దినసరి మార్కెట్లు (మంగళవారము మినహాయించి)	1,00,000-000	1,00,000-000	2,00,000-000
3	ప్రైవేటు బస్టాండు (APSRTC మినహా)	1,00,000-000	1,00,000-000	2,00,000-000
4	జంతు వధశాల, మాంసపు అంగళ్ళు	50,000-000	50,000-000	1,00,000-000

వేలపు షరతులు:
1) వేలము నందు పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతికి ఎలాంటి బాకీలు వుండరాదు.
2) వేలము ధరావతు చెల్లించని వారు వేలములో పాల్గొనుటకు అనర్హులు
3) 2023-2024 సంవత్సరమునకు వేలపు నోటిఫికేషన్ ప్రకారము పాటించవలసిన సూచనల మేరకు హెచ్చుపాటగా నిలిచిన గుత్తదారుడు, హెచ్చుపాట పూర్తి మొత్తమును (07) ఏడు రోజుల లోపల చెల్లించవలెయును. అట్లు చెల్లించని యెడల చెల్లించిన ధరావతు మొత్తము గ్రామ పంచాయతీకి దండుగ క్రింద జమ చేసుకొని రెండవ పాటదారునికి అదే నిబంధనలతో ఖాయ పరచబడును లేక మరు వేలము వేయబడును.
4) సాల్వెన్సీ ధృవపత్రము లేనివారు చెల్లించవలసిన డిపాజిట్టుకు రెట్టింపు ధరావతును చెల్లించి వేలము నందు పాల్గొనవచ్చును.
5) వేలము పంచాయతి కార్యదర్శి గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును.
6) వేలము రద్దు పరచుటకు గాని లేక వాయిదా వేయుటకు గాని వేలము వేయు అధికారికి పూర్తి అధికారము కలదు.
7) మిగతా వివరములు కార్యాలయపు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

గమనిక: 1) డిపాజిట్టును పంచాయతి సెక్రటరి, గ్రామ పంచాయతి పీలేరు వారి పేరున బ్యాంకు డిడి / చెక్కు ద్వారా మాత్రమే స్వీకరించబడును, నగదు స్వీకరింపబడదు.
2) వేలపు పాట మొత్తము పై 3% స్టాంపు డ్యూటీ తప్పనిసరిగా చెల్లించవలెయును.

శ్రీ కె.రెడ్డి ప్రసాద్
పంచాయతి కార్యదర్శి (పూ.అ.భా)
గ్రామ పంచాయతి, పీలేరు

శ్రీ డా॥ షేక్ హబీబ్ బాషా
మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్, పీలేరు
జిల్లా పంచాయతి రాజ్ అధ్యక్షులు
జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు

గ్రామ పంచాయతి కార్యాలయము, పీలేరు

రె.క.నెం.08/2023 తేది: 21.03.2023

టెండరు ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదిమేమనగా అన్నమయ్య జిల్లా పీలేరు మండలం పీలేరు గ్రామపంచాయతికి తేది: 01.04.2023 నుండి 31.03.2024 వరకు (01 సంవత్సర కాలమునకు) అవసరమైన ఈ దిగువ జపరచినవి సరఫరా చేయుటకు 28.03.2023వ తేది మంగళవారం ఉదయం 11.00 గంటల వరకు టెండరు షెడ్యూలు పీలేరు గ్రామ పంచాయతి కార్యాలయము నందు పొందవచ్చును. టెండర్లు అదే దినము మంగళవారం ఉదయం 12.00 గంటల వరకు గ్రామ పంచాయతి కార్యాలయము పీలేరు నందు స్వీకరించబడును. టెండరు వెంట టెండరు డిపాజిట్టు చెల్లించిన రశీదు జతపరచవలెను. టెండరు అదే దినము మధ్యాహ్నం 01.00 గంటలకు పంచాయతి కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని తెరువబడును. ఏ కారణము తెలుపకనే టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దు పరచుటకు గాని పంచాయతి కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. ఇతర విషయములు కార్యాలయ పనివేళలల యందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	సరఫరా వివరములు	టెండరు షెడ్యూల్ ఖరీదు రూ.	చెల్లించవలసిన డిపాజిట్టు డి.డి. రూపమున రూ.
1.	రక్షిత నీటి సరఫరా పరికరములు	100/-	20,000.00
2.	ప్రజారోగ్య పరికరములు	100/-	20,000.00
3.	చేతి బోరు విడి భాగములు సప్లయి చేయుట	100/-	50,000.00
4.	సిబ్బందికి పాదరక్షలు సరఫరా	100/-	1,000.00
5.	ప్రజారోగ్య సిబ్బంది ఆయిల్ మరియు సోపులు సరఫరా	100/-	1,000.00
6.	సిబ్బందికి యూనిఫారం సరఫరా	100/-	1,000.00
7.	స్టేషనరీ సరఫరా	100/-	1,000.00
8.	సిబ్బందికి యూనిఫారం కుట్టుట	100/-	1,000.00
9.	రక్షిత నీటి సరఫరా మోటారు పంపు సెట్లు మరమ్మత్తులు	100/-	5,000.00
10.	పారిశుధ్య పనులు చేయుటకు ట్రాక్టరును సప్లై చేయుట	100/-	1,000.00
11.	పారిశుధ్య నీటి సరఫరా మరియు ఇతర అత్యవసర పనులకు JCB ని సప్లై చేయుట.	100/-	1,000.00
12.	ప్రకటనలు కొరకు జీపు / ఆటో మైకుతో సహా సప్లై చేయుట.	100/-	1,000.00
13.	మోటార్లు / వీధి దీపముల రిపేరికి వైయిన్ సప్లై చేయుట.	100/-	2,000.00

గమనిక: 1) అయిటము 1 నుండి 7 వరకు ఎ.పి.జి.యస్.టి. ధృవపత్రము కలిగియున్న వారికే టెండరు ఫారము ఇవ్వబడును. 2) పంచాయతికి పన్నులు మరియు లీజు మొత్తములు బకాయిపడినవారు టెండరులో పాల్గొనుటకు అర్హులు కారు. 3) టెండరును వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు పంచాయతి కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. 4) డిపాజిట్టు యస్.బి.ఐ, పీలేరులో చెల్లుబాటు అగునట్లు డి.డి. సెక్రటరి, గ్రామ పంచాయతి, పీలేరు వారి పేరున తీసి జతపరచవలెను. 5) ఇతర వివరములకు కార్యాలయ పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

శ్రీ కె.రెడ్డిప్రసాద్
పంచాయతీ కార్యదర్శి (పూ.అ.భా)
గ్రామపంచాయతీ, పీలేరు

శ్రీ డా.యస్.హబీబ్ బాషా
మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్, పీలేరు
జిల్లా పంచాయతిరాజ్ అధ్యక్షులు,
జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు

తెలుగు లోగిళ్లలో షడ్రుచుల సంగమం

- శ్రీ శోభకృత్‌నామంకు స్వాగతం
- దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు
- మార్కెట్లలో సందడి
- నేడు ఉగాది పర్వదినం



మదనపల్లె పూల మార్కెట్‌లో సందడి

మదనపల్లె సిటీ: ఆది పండుగ.. ఆనందాల పండుగ ఉగాది రానే వచ్చింది. మోడు వారిన చెట్లకు పూత చిగురించింది. మూగ బోయిన కోయిలమ్మలకు రాగం నేర్పింది. పంచాగశ్రవణంతో ప్రజల్లో భక్తిభావం పెంపొందించింది. జీవితం షడ్రుచుల సంగమం కావాలని ఆది పండుగ వస్తూ ఆనందాన్ని వెంట తీసుకువచ్చింది. ఈ పండుగ రైతన్నల మోములో నవ్వుల సిరులు పండించాలని, మహిళల వెంట ఉండి విజయ ఢంకా మోగించాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరేందుకు బాసటగా నిలవాలని శ్రీ శోభకృత్‌నామకి మనసారా స్వాగతం పలుకుదాం...

శుభ దినం

ఉగాది పర్వదినాన్ని ప్రజలు శుభదినంగా భావిస్తారు. అన్ని కార్యాలకు మంచి జరుగుతాయని ప్రజలకు విశ్వాసం. జిల్లాలో విభిన్న సంస్కృతులతో ప్రజలు ఉగాది పర్వదిన వేడుకలు జరుపుకుంటారు. రైతులంతా ఉగాది సంప్రదాయాన్ని పాటించి పండుగ జరుపుకుంటారు.

ఉగాది వచ్చింది ఇలా...

యుగాది అనేది సంస్కృతి పదం. యుగాది అంటే యుగానికి ఆది లేదా ప్రారంభం అని అర్థం. యుగానికి విస్తృత రూపమే ఉగము. దీని నుంచే పుట్టిందే ఉగాది. ప్రాచీన కాలం నుంచి చైత్ర శుద్ధ పాడ్యమి రోజున తెలుగు ప్రజలు ఉగాది జరుపుకుంటారు.దీనికి సంవత్సరాది అని కూడా అంటారు. తెలుగువారు నూతన సంవత్సరంగా అనాది నుంచి పరిగణిస్తున్నారు.

ఆనవాయితీగా పంచాంగ శ్రవణం

ఉగాది పండుగ రోజున సాయంత్రం దేవాలయాలు,ఇతర వేదికలపై పంచాంగ శ్రవణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మదనపల్లెలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో వేదపండితులు పంచాగశ్రవణం చేస్తారు. మదనపల్లె రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణాలు జరుగుతాయి. పంచాంగం అంటే ఐదు అంగములు అని అర్థం. తిథి, వారం, నక్షత్రం, యోగం, కర్మలే పంచాంగాలు. పంచాంగాన్ని ఉత్తరాభిముఖంగా కూర్చుని వింటే శుభం జరుగుతుందని పండితుల అభిప్రాయం.

ఆరోగ్యానికి ఔషధం

మామిడి ముక్కలు,బెల్లం, ఉప్పు, కారప్పొడి, చింతపండు, వేపపూతలతో చేసిన పచ్చడిని ఉగాది రోజున అందరూ ఆరగిస్తారు. ఇందులో ఉప్పు,కారం, తీపి, పులుపు, చేదు,ఒగరు అనే షడ్రుచులు ఉండటంతో అవి ఆరోగ్యపరంగానూ మేలు చేస్తాయి. ద్వేషం,సంతోషం,దుఖం వంటి భావోద్వేగాలకు సంకేతంగా నిలుస్తాయి.

మార్కెట్‌ల్లో సందడి

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని మదనపల్లె, రాయచోటి, రాజంపేట,రైల్వేకోడూరు, పీలేరు, వాల్మీకిపుర ప్రాంతాలతో పాటు మండల కేంద్రాలో మార్కెట్లు సందడి నెలకొంది. మామడికాయలు, పండ్లు, మామడిఆకులు, వేప పూత, చెరుకుగడలు అమ్మకాలు ఊపందుకున్నాయి. మదనపల్లె మార్కెట్ సందడిగా మారాంది.

ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు ఉచిత వైద్యం

- సిబ్బంది వసూళ్లకు పాల్పడితే కఠినచర్యలు
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా



జిల్లా ఆస్పత్రిలో డబ్బులు వసూలుచేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె : పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో రోగులకు వైద్యం ఉచితంగా అందించాలని, సిబ్బంది అక్రమవసూళ్లకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తే వారిపై కఠినచర్యలు తప్పవని ఎమ్మెల్యే నవాజ్‌బాషా హెచ్చరించారు. పురిటిబిడ్డ చికిత్సలో ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం శీర్షికన మంగళవారం సాక్షిపత్రికలో వచ్చిన వార్తపై స్పందించిన ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్ని విభాగాలను పరిశీలించి, ఓపీలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం సూపరింటెండెంట్ కార్యాలయంలో ఆస్పత్రిలోని వైద్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. పురిటిబిడ్డ చికిత్సలకు ప్రభుత్వాసుపత్రిలో డబ్బులు వసూలుచేసిన వైనంపై బాధితుల సమక్షంలో అవినీతికి పాల్పడిన సిబ్బందిని విచారించారు. సీఆర్‌పీఎఫ్ జవాన్ మహేశ్వరరెడ్డి తన భార్య అరుణారెడ్డికి ఆపరేషన్ చేసిన సందర్భంలో అక్కడ పనిచేసే కాంట్రాక్ట్ ఉద్యోగి అన్వర్ తమ వద్ద 1,000 లంచం తీసుకున్నాడన్నారు. ఆయనతో పాటుగా అక్కడి నర్సింగ్ సిబ్బంది మెరుగైన వైద్యసేవలు అందిస్తామని డబ్బులు డిమాండ్ చేసిన ఉదంతాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బాధితులను రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాల్సిందిగా కోరారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే బాధ్యులపై కఠినచర్యలతో పాటు ఉద్యోగం నుంచి తొలగించేందుకు సిఫారస్ చేస్తామన్నారు. సమావేశంలో ఆర్‌ఎంఓ దివాకర్, సీనియర్ వైద్యులు రామమూర్తినాయక్, ఆంజనేయులు, పాల్‌రవికుమార్, పీఎస్.శాస్త్రి, ప్రసాద్‌రాజు, నర్సింగ్, పారిశుధ్య, సెక్యూరిటీ, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు రూరల్ : పీలేరు, కేవీపల్లె మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు సీడీపీవో రాజమ్మ కోరారు. ఖాళీల వివరాలిలావున్నాయి. పీలేరు మండలంలో పెద్దగాండ్లపల్లె (ఓసీ), నాగిరెడ్డి కాలనీ (ఓసీ), కొండ్రెడ్డిగారిపల్లె (ఓసీ), బండ్లవంక (బీసీ-ఎ) మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. అలాగే మొటుకుపల్లె (ఓసీ), యర్రదొడ్డిగారిపల్లె (ఓసీ) మినీ కార్యకర్త పోస్టులు ఖాళీలున్నట్లు చెప్పారు. అలాగే హెల్పర్స్ పోస్టులు రాజీవ్‌నగర్ కాలనీ (బీసీ-ఏ), మూరేవాండ్లపల్లె (ఓసీ), వంగిమళ్లవారిపల్లె (బీసీ-డీ), మల్లారపువాండ్లపల్లె (ఓసీ), దేవాండ్లపల్లె (ఓసీ), వంకవడ్డిపల్లె (ఓసీ), దుగ్గినివారిపల్లె (ఓసీ) ఖాళీలులన్నట్లు తెలిపారు. ఈ నెల 27లోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

దరఖాస్తు చేసుకోండి

పెద్దతిప్పసముద్రం: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఎనిమిది ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూపర్‌వైజర్ జయరాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పోస్టుల భర్తీకి రిజర్వేషన్ల వారీగా చెన్నరాయునిపల్లి (బీసీ-ఈ), పోతుపేట (ఎస్సీ), పీటీఎం వన్ (బీసీ-ఏ), కొటాలవాండ్లపల్లి (బీసీ-బీ), గుగ్గిళ్ళపల్లి (బీసీ-బీ), నారాయణపల్లి (ఎస్సీ), బెట్టకొండ (ఎస్సీ), బూర్లపల్లి టూ(బీసీ-బీ) ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 27లోగా దరఖాస్తులను ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

కలికిరి: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ లోకేష్ రెడ్డి హెచ్చరించారు. మేడికుర్తి బాహుదానది ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఇసుక తరలిస్తున్నట్లు స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు బాహుదానది ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్ఐ రెవెన్యూ సిబ్బంది సహకారంతో రీచ్ ప్రాంతాన్ని గుర్తించారు. ఆ దారిలో తిరిగి ఇసుక తవ్వకాలు చేపట్టకుండా జేసీబీ సాయంతో గాడి తీయించారు. ఇకపై అక్రమ రవాణాకు తావివ్వకూడదన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్య ప్రయోజనాలు

– పోషణ్ పక్వాడా కార్యక్రమంలో పీడీ ధనలక్ష్మి



చిరుధాన్యాల ఆవశ్యకతపై మహిళలకు వివరిస్తున్న పీడీ ధనలక్ష్మి

మదనపల్లె : చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఐసీడీయస్ ఇన్‌చార్జ్ పీడీ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం బసినికొండ అంగన్‌వాడీ కేంద్రములో పోషణ్ పక్వాడా పక్షోత్సవాలను ప్రారంభించారు. మార్చి 20 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలోనూ పోషణ్ పక్వాడా పక్షోత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీడీ ధనలక్ష్మి మాట్లాడుతూ.. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో మనిషి జీవనవిధానం మారిపోతోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. గర్భిణులు, చిన్నారుల్లో పోషకాహారలోపాన్ని నివారించేందుకు భోజనంలో కూరగాయలు, ఆకుకూరలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ఐక్యరాజ్యసమితి ఈ ఏడాది చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో వీటి వినియోగం, కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మిల్లెట్స్, పోషకాహారంకు సంబంధించి ఏర్పాటుచేసిన ప్రదర్శనను పీడీ ధనలక్ష్మి పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ సుజాత, సూపర్‌వైజర్ చంద్రకాంత, బీపీఏ కల్యాణి, ఎంఎస్‌కేలు ధనలక్ష్మి, రాణి సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వాల్మీకిపురం: వాల్మీకిపురం పట్టాభిరామాలయంలో మంగళవారం టీటీడీ ఆధ్వర్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు ముందు జరిగే కార్యక్రమంలో ముఖ్యంగా ఆలయ గర్భగుడి మొదలు పరిసరాలను సుగంధ ద్రవ్యాలతో శుద్ధి చేశారు. అనంతరం ఆలయంలో మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి కృష్ణమూర్తి, దుశ్యంత్ కుమార్, నాగరాజ, అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

వాల్మీకిపురం: నిత్యం మురుగులో మగ్గుతూ పని చేస్తున్న పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని సర్పంచ్ గంగులమ్మ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్మికులకు ఐదు నెలలకు సరిపోయే సబ్బులు, నూనె, తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో ఈఓ ఉదయ్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతల ఆనంద రెడ్డి, చింతల శివానంద రెడ్డి, కేశవ రెడ్డి, శంకర, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన అవసరం

వాల్మీకిపురం: ప్రతి ఒక్కరూ క్షయవ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలని నగిరిమడుగు పీహెచ్‌సీ వైద్యాధికారి కీర్తి అన్నారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు క్షయవ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్ర సమయంలో జ్వరం, ఆకలి లేకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు, బరువు తగ్గడం, గళ్ళతోపాటు రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెహరున్నీసా, టిబి సూపర్‌వైజర్ నాగిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు పావని, మౌనిక, అమృత, చంద్రకళ పాల్గొన్నారు.

నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలి

కేవీపల్లె : రైతులు పంటల సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఎఫ్‌టీసీ ఏడీఏ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎంవీపల్లె రైతుభరోసా కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించారు.

జగనన్న కాలనీల్లో బోర్లు, పైప్‌లైన్లు

బి.కొత్తకోట: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 32 జగనన్న కాలనీల్లోని లేఅవుట్లలో నీటిబోర్లు, పైప్‌లైన్ నిర్మాణాలు పనులు సాగుతున్నాయని హౌసింగ్ డీఈఈ శ్రీహరిరావు చెప్పారు. మంగళవారం ఆయన స్థానిక రూరల్ ఏఈ లావణ్య, అర్బన్ ఏఈ సరోజ్‌తో కలిసి బద్దిపల్లె గుట్ట, కురవానికుంట లేఅవుట్లలో వసతుల ఏర్పాటు, ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులను నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు ఇబ్బందులు ఉన్నాయా, సౌకర్యాలు సరిపోవడం లేదా, ప్రభుత్వం తరపున ఇంకా సహకారం అందించాలా అన్నదానిపై ఆరాతీశారు. ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఏ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశించారని చెప్పారు.

శివాలయ సేవకులకు దుస్తుల పంపిణీ

పెద్దతిప్పసముద్రం: స్థానిక పార్వతీ సమేత విరూపాక్షేశ్వరస్వామి ఆలయంలో పని చేసే 35 మంది సేవకులకు మంగళవారం ఆలయ నిర్వాహకులు ననగరం పట్టాభిరామయ్య ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. శివాలయంలో ఎలాంటి పూజా కార్యక్రమాలు జరిగినా సేవకులు అందుబాటులో ఉంటున్నారని, ఉగాది పండుగ సందర్భంగా సేవకులకు దుస్తులు పంపిణీ చేశామన్నారు.